31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

గురువారం,ఆగస్టు 06 ,2026



## ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

**-అదనపు కలెక్టర్ బిఎస్ లత**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 5:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్ర మంలో భాగంగా ఓటరు జాబితా సవర ణ ప్రక్రియ వేగంగా నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఎలు) ఇంటింటికీ వెళ్లి దరఖాస్తు ఫారాలను పంపిణీ చేయ గా, నిర్దేశించిన గడువులోపు ప్రజల వద్ద నుండి ఫారాలను సంబంధిత బీఎల్ఎలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే తమ పరిధిలోని బీఎల్ ఓలను లేదా ఎన్ని కల అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రతి ఓటరికి అవసరమైన సహాయం అందించేందుకు ఎన్నికల సిబ్బంది. సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఫారాల -మిగతా 2లో

## మున్సిపల్ భూమిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలి

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 5 :** జగిత్యాల పట్టణంలోని సర్వే 138 లోని 0-20 గుంటల ప్రభుత్వ స్థలంలో ఎలాంటి యాజ మాన్య హక్కులు లేకుండా మున్సి పల్ అధికారులు కుమ్మక్కై అక్రమ అనుమతులు ఇవ్వడంతో ఆక్రమణ దారులు నిర్మాణాలు చేపట్టారని మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ఆరో పించారు. ఈ మేరకు బుధవారం ఆయన మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ డైరెక్టర్ కు ఫిర్యాదు చేశారు. 1952లో దారం వీరమల్లయ్యకు కేవలం 4 గుంటలు మాత్రమే పెట్రోల్, డీజిల్ అవుట్ లెట్ కోసం కేటాయించగా, మిగిలిన 16 గుంటలను ఇతరులు ఆక్ర మించారని తెలిపారు. ఈ అంశంపై హైకోర్టులో పలు రిట్ పిటిషన్లు దాఖలై నా, యాజమాన్య హక్కులు నిరూపించు కోవాలని సివిల్ కోర్టును ఆశ్రయించా లని కోర్టు ఆదేశించిందన్నారు. డివిజన్ బెంచ్ తీర్పు తర్వాత కూడా మున్సిపల్ అధికారులు చట్టవిరుద్ధంగా అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించి, ఆ భూమిని మున్సిపాలిటీ స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాలకు వినియోగించాలని, దీనిపై కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ వేయాలని లేఖలో కోరారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

- సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి
- జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్






**చురకలు ప్రతినిధి, కోరుట్ల, ఆగస్టు 5 :** సైబర్ నేరాల పట్ల అవగాహన కల్గి ఉండాలని, సైబర్ భద్రతపై ప్రతి ఒక్క రూ అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం కోరుట్ల పట్టణం లోని పీబీ ఫంక్షన్ హాల్లో సైబర్ అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ చేతన్ నితిన్ లు ఐపీఎస్ పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాల నివా రణ, డిజిటల్ భద్రతపై ప్రత్యేక అవగా హన కల్పించారు. విద్యార్థులకు ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ మోసా లు, వాటి నుంచి ఎలా అప్రమత్తంగా ఉండాలి, ఫేక్ లింకులు, మోసపూరిత ఫోన్ కాల్స్, సోషల్ మీడియా మోసాలు, నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడి మోసాలు, క్యూ ఆర్ కోడ్ స్కామ్లు, ఓటీపీ మోసాలు, ఆన్లైన్ గేమింగ్ మోసాలు తదితర అంశా లపై సవివ రంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో సాంకేతికత ఎం త వేగంగా అభివృద్ధి చెందుతోందో, అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా ద్వారా నకిలీ అకౌంట్లు, ఫేక్ లింకులు, పార్ట్ టైమ్ ఉద్యోగాలు, స్కాలర్షిప్లు, గిఫ్ట్ ఆఫర్లు, లక్కీ డ్రా పేర్లతో మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్, సందేశాలు లేదా లింకులను నమ్మవద్దని, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, సీవీవీ నంబర్, ఆధార్ వివరాలు, పాస్వర్డు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అలాగేవ్యక్తిగత ఫోటోలు, వీడియోలు, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఆన్లైన్లో ఏదైనా అనుమా నాస్పద లావాదేవీలు లేదా సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 జాతీయ సైబర్ హెల్ప్ లైన్కు కాల్ చేయాలని, అలాగే-మిగతా 2లో

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఎగువ మానేరు పరిసర ప్రాంతాల రైతులు, ప్రజలకు తెలియజేయాలి
- కలెక్టర్ గరిమఅగ్రవాల్
- ఎగువ మా ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బిగితే



చురుకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట: ఆగస్టు -05ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద నీటి పారుదల, రెవెన్యూ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్ట్ ను బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం, ఎగువ నుంచి వరద తదితర అంశాలపై జిల్లా నీటి పారుదల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఎగువ మానేరు ప్రాజెక్ట్ లోకి ప్రస్తుతం కూడవెల్లి, పాల్వంచ వాగుల నుంచి ఇన్ ఫ్లో లేదని, ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 2 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి మట్టం 1. 6 టీఎంసీల నీరు ఉందని నీటి పారుదల శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎగువ మానేరు ప్రాజెక్ట్ లోకి వరద చేరి పూర్తి స్థాయి నీరు నిండే అవకాశం ఉందని, నీటి పారుదల శాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి మట్టాన్ని పరిశీలిస్తూ.. ప్రాజెక్ట్ పరిధిలోని గ్రామాల రైతులు, ప్రజలకు ఎప్పటికప్పుడు -మిగతా 2లో

## అధికారుల సమాధానాలపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆగ్రహం






**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 05 :** వీణవంక మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని వ్యవసాయం, హార్టికల్చర్, మిషన్ భగీరథ, విద్య, వైద్యం, నీటిపారుదల, ఇందిరమ్మ ఇళ్లు, రోడ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.అధికారులను అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమా ధానాలు ఇవ్వడంపై ఎమ్మెల్యే తీవ్ర అ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్య లపై పూర్తి సమాచారంతో సమా వేశాల కు హాజరుకావాలని సూచిం చారు. రైతులకు యూరియా కొరత లేకుండా అవసరమైన మేరకు ఎరువులు అందు బాటులో ఉంచాలని, -మిగతా 2లో

## మాత శిశు సేవలను సద్వినియోగం చేసుకోండి

**- మంథని ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ టీ.వీ రాజశేఖర్ రెడ్డి**

**-మంత్రి శ్రీధర్ బాబు గారికి కృతజ్ఞతలు తెలిపిన గర్భిణీ స్త్రీలు, ఆశ వర్కర్లు**

**-హర్షం వ్యక్తం చేస్తున్న మంథని ప్రజానీకం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 5 :** మంథని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో నేటి రోజున గైనకాలజిస్ట్ డాక్టర్ మామిడిపల్లి స్రవంతి, అనస్థీషియా స్పెషలిస్ట్ గుంట మౌనిక, చిన్నపిల్లల స్పెషలిస్ట్ డాక్టర్ చిలకలపల్లి నరేష్ గార్ల ఆధ్వర్యంలో 2 సిజిరియన్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. వారు బాబు,పాపకు జన్మించారని తల్లి,బిడ్డలు పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్లు తెలిపారు. హాస్పిటల్ సూపర్డెంట్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి ప్రత్యేక చొరవతో రెగ్యులర్ డాక్టర్ లను నియమించడం జరిగిందని తద్వారా మంథని ప్రాంత గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ హాస్పిటల్ లకు దీటుగా మంథనిలో వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ శివకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏమైనా సమస్యలు ఉన్నచో నేరుగా సూపర్డెంట్ డాక్టర్ నీ సెల్ నెంబర్ 9885808589 సంప్రదించాలని కోరారు.

## గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఆగస్టు 5 :** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్ఐ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని వెంపేట్ గ్రామాల్లో జీపీడీపీ గ్రామసభ కార్యక్రమం గ్రామస్తులతో కలిసి నిర్వహించారు. ఈ మేరకు వర్షాకాల జాగ్రత్తలు, సైబర్ నేరాల నివారణ, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని జలసిరి కార్యక్రమం, గ్రామ పరిశుభ్రత, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి నిర్వహించాల్సిన అవసరాన్ని గ్రామస్తులకు వివరించారు. వర్షాకాలంలో దోమల నివారణకు ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి పర్యవేక్షణ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. గ్రామస్థులందరూ గ్రామసభలను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేందర్, వ్యవసాయాధికారి దీపికా, సర్పంచ్ ప్రవీణ్, ఉప సర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు చంద్రచారి, దశకంఠ రాజు, జిల్లా శ్రీనివాస్ యాదవ్, నల్ల రాజశేఖర్ రెడ్డి, గోరుమంతుల రఘు, మగిడి శైలజ, బక్కిసోని బిరుకుల మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి....** సమాచారం చేరవేయాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ మత్తడి పారితే పోలీస్, రెవెన్యూ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేసి.. రాకపోకలను నియంత్రించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. పరిశీలనలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి దయాకర్, ప్రశాంత్, తహసీల్దార్ మారుతి, సర్పంచ్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**మొదటి పేజీ తరువాయి....** సైబర్ పోర్టల్లో వెంటనే ఫిర్యాదు నమోదుచేయాలని తెలిపారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే ఆర్థిక నష్టాన్ని తగ్గించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ఆన్ లైన్ కార్యకలాపాలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని, సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగంపై వారికి అవగాహన కల్పించాలని కోరారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలను తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ ప్రజలకు కూడా తెలియజేసి సైబర్ నేరాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి, సైబర్ మోసాలకు నేరస్తులు అనుసరిస్తున్న కొత్త పద్ధతులు ఏమిటి, వాటి పట్ల ప్రజలు ఎలాంటి అప్రమత్తతతో వ్యవహరించాలనే అంశాలను విద్యార్థులు నాటిక రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు. ఈ నాటిక ద్వారా సైబర్ నేరాలపై అవగాహనతో పాటు ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలను సందేశాత్మకంగా వివరించారు. సైబర్ భద్రతపై చైతన్యం కలిగించేలా నాటికను ప్రదర్శించిన విద్యార్థులను జిల్లా ఎస్పీ గారు అభినందించి, వారి ప్రతిభను ప్రశంసిస్తూ బహుమతులను ప్రదానం చేశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఆగస్టు 2026 స్వాతంత్ర్య మాసం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న సురక్ష కా తిరంగా– సైబర్ స్వతంత్ర తెలంగాణ సైబర్ అవగాహన ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు, కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు గంగారం, రవికిరణ్, సైబర్ క్రైమ్ ఎస్ఐలు కృష్ణ, దినేష్, కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారుల సమాధానాలపై...

**మొదటి పేజీ తరువాయి.........** సాగునీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. రైతుబంధు, రైతుబీమా వివరాలు అధికారులు తీసుకురాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ముఖ్యంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు హామీ ఇచ్చిన తులం బంగారం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.రైతులకు 24గంటల కరెంట్ కు బదులు 14గంటలు ఇవ్వడం రైతులను మోసం చెయ్యడమే అవుతుందన్నారు.ఇసుక క్వారీల కారణంగా దెబ్బతిన్న రోడ్లను గుర్తించి, గుంతలను పూడ్చి వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామానికి నిరంతరాయంగా తాగునీరు అందించాలని, ఇందిరమ్మ ఇళ్లలో అర్హులకు న్యాయం చేయాలని సూచించారు.పామాయిల్ సాగును ప్రోత్సహించాలని, రైతులకు ఎరువులు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో రైతుల సాగునీటి అవసరాల కోసం కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటిని ఎత్తిపోయాలని, న్యూట్రిషన్ కిట్లను తిరిగి ప్రారంభించాలని యాప్ ద్వారా కాకుండా షాప్ ద్వారా యూరియా ఇవ్వాలని తీర్మానం చేసార. వీణవంక మండల రైతులకు ప్రయోజనం చేకూర్చే కల్వల ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు డిమాండ్ చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలు, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.ప్రజాసంక్షేమమే లక్ష్యం. అధికారులు సమన్వయంతోఅంకితభావంతో పనిచేయాలి. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రతి అధికారి బాధ్యత. ఇకపై ప్రతి నెల గ్రామాల అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తా. నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించేది లేదు" అని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి, ఎంపీడీవో రవి సుధాకర్, తహసీల్దార్ రమేష్, వివిధ శాఖల అధికారులు,ఏఈలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి....**సేకరణ, డిజిటైజేషన్ ప్రక్రియ ఆశించిన స్థాయిలో లేకపోవడంతో బీఎల్ఎలతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి, ప్రక్రియ ను మరింత వేగవంతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. కొంతమంది ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో నివసించడం లేదని, వేరే ప్రాంతాలకు మారారని లేదా ఇతర ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నారని బీఎల్ ఓల ద్వారా సమాచారం అందుతోందన్నారు. అలాంటి వారు తప్పనిసరిగా సంబంధిత ఫారాన్ని పూర్తి చేసి తమ ప్రస్తుత వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. వేరే ప్రాంతంలో ఓటు ఉన్నట్లయితే ఆ వివరాలను ఫారంలో పేర్కొనడం ద్వారా అవసరమైన మార్పులు చేసి సరైన నియోజకవర్గంలో ఓటు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకవేళ ఫారాలు సమర్పించకుండా ఎలాంటి స్పందన ఇవ్వకపోతే, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి అర్హ ఓటరు ఆగస్టు 10వ తేదీలోపు ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఎకు అందజేసి, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మెట్ పల్లి తహసీల్దార్ నీత, బిఎల్వోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణవేణిలో బోనాల పండుగ వేడుకలు

**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 5 :** జగిత్యాల పట్టణంలోని శ్రీ కృష్ణవేణి పాఠశాలలో బోనాల పండుగను బుధవారం భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. 1 విద్యార్థినులు అలంకరించిన బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగవల్లులు, పూలతో అందంగా అలంకరించారు. బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు బోనాల పండుగకు సంబంధించిన పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇటువంటి పండుగలు విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన బోనాల వేడుకలు విద్యార్థుల్లో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించాయని, ఇలాంటి కార్యక్రమాలు మరింత ప్రోత్సహించబడాలని తెలిపారు. యాజమాన్యం, ఉపాధ్యాయులు, జానకిరామ్, రాము, కిరణ్ పాల్గొన్నారు.

## ఎన్ హెచ్- 563 భూ సేకరణ బాధిత రైతులకు ఆర్బిట్రేషన్ విచారణ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 5 :** జాతీయ రహదారి ఎన్ హెచ్-563 విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించిన ఆర్బిట్రేషన్ విచారణను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు.ఈ సందర్బంగా కోరుట్ల (101), తాటిపల్లి (85), చల్ గల్ (04) గ్రామాలకు చెందిన గ్రామాలకు చెందిన భూసేకరణ బాధితుల పరిహారానికి సంబంధించిన మొత్తం 189 మంది అవార్డుదారుల కేసులపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా భూమి యజమానులు, వారి తరఫున న్యాయవాదులు తమ వాదనలు వినిపించగా, సంబంధిత అధికారులు అవసరమైన వివరాలను జిల్లా కలెక్టర్కు సమర్పించారు. జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డిలు విచారణకు హాజరై సంబంధిత అంశాలపై వివరణ ఇచ్చారు. బాధిత రైతుల అభ్యర్థనలు, రికార్డులు, చట్టపర మైన అంశాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల మేరకు తగిన నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, కలెక్టరేట్ జీ-సెక్షన్ సూపరింటెండెంట్ ఉదయ్ కుమార్, న్యాయవాదులు, భూ సేకరణ బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపట్నంలో తల్లిపాల వారోత్సవాలు



**చురకలు విలేకరి,గొల్లపల్లి, ఆగస్టు 5 :** గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు, అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాఘవపట్నం సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువులకు జననం నుండి తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని, అనంతరం పోషకాహారంతో పాటు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. అలాగే చిన్నారులకు అక్షరాభ్యాసం ద్వారా విద్యకు మంచి పునాది వేయాలని, ప్రతి తల్లిదండ్రులు పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేష్, మాజీ సర్పంచ్ కాసారపు అరవింద్ గౌడ్, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తల్లులు, గ్రామ ప్రజలు చిన్నారులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు




**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఆగస్టు 5 :** తెలంగాణ రక్షణ సేనలో చేరికలు కొనసాగుతున్నాయి. మంగళవారం మెట్ పల్లిలో జరిగిన కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ రఘు ఆధ్వర్యంలో పలువురు యువత తెలంగాణ రక్షణ సేనలో చేరారు. వారికి డాక్టర్ రఘు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. చిన్న మెట్ పల్లి యూత్ అధ్యక్షులు చిలువేరి నితిన్, కోరుట్ల 16 వార్డ్ యూత్ నేతలు కొండా బృహదేశ్వర్, మైస నరేందర్, శృంగారపు రాము, పసుల పవన్, బెజ్జరపు మణికంఠ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అజార్ భాయ్, సుఖేందర్ గౌడ్, లింగా పెల్లి సంజీవ్, రాజన్న, నాని, ప్రశాంత్ ముఖిమ్, తోట శ్రీనివాస్, గంగాధర్, వెంకటేష్, ప్రణీత్, నాగరాజు, నారాయణ, ప్రణయ్ గౌడ్ పాల్గొన్నారు.

# బెంగళూరు చిత్రకళా పరిషత్‌లో తెలుగు తేజం

**-'వుడెన్ బటర్ ఫ్లై' చిత్రానికి జాతీయ స్థాయి పట్టం**
**-నలుపు-తెలుపు నుండి జాతీయ అవార్డు వరకు వడ్లూరి రవీందర్ సృజనాత్మక ప్రయాణం**







**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

బెంగళూరులోని ప్రసిద్ధ చిత్రకళా పరిషత్‌లో ఇటీవల అత్యంత వైభవంగా జరిగిన జాతీయ ఫోటో జర్నలిస్ట్ అవార్డుల ప్రధానోత్సవంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన ప్రముఖ ఛాయా గ్రాహకుడు, ధర్మపురి కెమెరా తపస్వి వడ్లూరి రవీందర్ జాతీయ ఉత్తమ ఫోటో జర్నలిస్ట్ అవార్డును అందుకుని తెలుగు నేల ప్రతిభను దేశవ్యాప్తంగా చాటి చెప్పారు. కర్ణాటక మీడియా అకాడమీ మరియు కర్ణాటక రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్తంగా నిర్వహించిన "ఫోకస్ ఆన్ న్యూస్2.0"జాతీయ స్థాయి పోటీల్లో, దేశవ్యాప్తంగా వచ్చిన వేలాది చిత్రాలలో ఆయన చిత్రీకరించిన అరుదైన 'వుడెన్ టైప్ బటర్ ఫ్లై' (చెక్క ఆకృతిలో ఉన్న సీతాకోక చిలుక) ఛాయాచిత్రం అత్యుత్తమ ఫోటోగా ఎంపికైంది. ఈ వేడుకలో కర్ణాటక రాష్ట్ర రవాణా, నీటిపారుదల శాఖ మంత్రి రామలింగారెడ్డి, సమాచార శాఖ కమిషనర్ డాక్టర్ బి.ఆర్. మమత, మీడియా అకాడమీ చైర్పర్సన్ ఆయేషా ఖానమ్‌ల చేతుల మీదుగా రవీందర్ బంగారు జ్ఞాపిక,ప్రశంసాపత్రం మరియు ఘనసన్మానాన్ని స్వీకరించారు .జాతీయ స్థాయి వేదికపై లభించిన ఈ అరుదైన గౌరవం తెలంగాణ కళాలోకానికి ఎంతో గర్వకారణంగా నిలిచింది .సుప్రసిద్ధ ప్రాచీన పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యభూమికి చెందిన వడ్లూరి రవీందర్, ఫోటోగ్రఫీని కేవలం ఒక వ్యాపారంగా కాకుండా తన జీవిత సాధనగా మలుచుకున్న అరుదైన దృశ్య బ్రహ్మ. ప్రకృతి ఒడిలో దాగి ఉన్న అద్భుత రమణీయతను,కంటికి కనిపించని సూక్ష్మ భావాల సౌందర్యాన్ని తన కెమెరా నేత్రంతో బంధించడం ఆయన ప్రత్యేకత.సుప్రభాత వేళ భాస్కరుని పసిడి కిరణాల కాంతుల నుండి సూర్యాస్తమయ సమయపు సంధ్యా రాగాల వరకు ఆయన నిరంతరం ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ, లెన్సుతో జిమ్మిక్కులు చేస్తూ, కెమెరాకే కొత్త ట్రిక్కులు నేర్పిన కళారాధకుడిగా పేరుగాంచారు. ప్రకృతి ఆయన కళా సాధనము అయితే, కెమెరా ఆయన ఆరో ప్రాణంగా మారింది. నిరంతరం చిత్ర, విచిత్రమైన ఛాయా చిత్రాలను తీస్తూ, ఫోటోగ్రఫీ రంగంలో అత్యున్నత శిఖరాలను చేరుకోవడమే ధ్యేయంగా సాగుతున్న రవీందర్ సృజనాత్మక ప్రయాణం అత్యంత స్ఫూర్తి దాయకం.చిన్ననాటి నుంచే ప్రకృతిలోని రమణీయ దృశ్యాలను తన చిన్న బుల్లి కెమెరాలో భద్రపరచడం రవీందర్ అలవాటుగా మారింది. కాలక్రమేణా ఆ ఆసక్తి తీవ్రమైన సాధనగా రూపాంతరం చెందింది.స్వయంకృషితో ట్రిక్ ఫోటోగ్రఫీలో విశేష ప్రావీణ్యం సంపాదించిన ఆయన, విభిన్న కోణాల్లో అపురూప చిత్రాలను చిత్రీకరించారు. ఒక చిన్న చింతగింజపై శ్రీ వేంకటేశ్వర స్వామి రూపాన్ని ఆవిష్కరించడం, ఒక్క బియ్యపు గింజపై ఆంగ్ల అక్షరాలను, బొమ్మలను అత్యంత విలక్షణంగా చిత్రీకరించడం, పనికిరాని వ్యర్థ పదార్థాలతో సుందరమైన బొమ్మలను తయారు చేయడం ఆయన అపారమైన ప్రజ్ఞకు, హస్తకళా నైపుణ్యానికి ప్రత్యక్ష తదర్శనాలు. డిగ్రీ విద్యను పూర్తి చేసిన తర్వాత, నాటి సామాజిక-ఆర్థిక పరిస్థితుల్లో ఉద్యోగం లభించకపోయినా నిరాశ చెందకుండా తనలోని కళాత్మకత నే జీవనాధారంగా మలుచుకోవాలని సంకల్పించారు. ఈ క్రమంలోనే 1987లో తన స్వస్థలమైన ధర్మపురిలోనే ఒక ఫోటో స్టుడియోను ప్రారంభించారు.గడిచిన నాలుగు దశాబ్దాల (40 ఏళ్ల) సుదీర్ఘ ప్రయాణంలో ఛాయాగ్రహణ సాంకేతికతలో వచ్చిన మార్పులకు అనుగుణంగా తన నైపుణ్యాలకు నిరంతరం మెరుగులు దిద్దుకున్నారు. నాడు నలుపు-తెలుపు (బ్లాక్ అండ్ వైట్) కాలం నుండి నేటి రంగుల, డిజిటల్ ఫోటోగ్రఫీ వరకు తన ప్రత్యేక కెమెరా సాంకేతిక పరిజ్ఞానంతో సంచలనాలు సృష్టించారు. ఒకే వ్యక్తిని ఒకే చిత్రంలో పొట్టిగా, పొడగరిగా, మరుగుజ్జుగా చూపించడం, ఒకే వ్యక్తిని ఒక కోణంలో వైకల్యం ఉన్నట్లు, మరో కోణంలో సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా రెండు కాళ్లతో చూపించి పాజిటివ్ చేయడం ఆయన సొంతమైన అరుదైన సాంకేతిక విలువిద్య. రవీందర్ దృష్టిలో ఫోటోగ్రఫీ అంటే కేవలం ఒక బొమ్మను తీయడం కాదు; అదొక సజీవ దృశ్య కావ్యం."ఫోటోకు శబ్ద రూపమైన భాష లేదు,కానీ హృదయాన్ని తాకే అపరిమితమైన భావం ఉంది; కంటికి కనిపించే అక్షరాల లిపి లేదు, కానీ చరిత్రను చాటిచెప్పే అనంతమైన కథ ఉంది" అని ఆయన అభివర్ణిస్తారు. ఆయనలోని సునిశిత సృజనాత్మకతకు అనేక పురస్కారాలు దాసోహమన్నాయి. 1999లో హైదరాబాద్‌లో నిర్వహించిన ఉమ్మడి రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల పోటీల్లో తృతీయ బహుమతి సాధించడంతో ఆయన ప్రస్థానం వేగం పుంజుకుంది. ఆ తర్వాత 2003లో జిల్లా సమాచార శాఖ తృతీయ బహుమతి, 2004లో శాతవాహన ఉత్సవాల్లో నాటి ఎంపీ సువర్ణ కుమారి చేతుల మీదుగా ప్రత్యేక నగదు బహుమతి, 2011లో సమాచార శాఖ ద్వితీయ బహుమతి, 2012లో నాటి రాష్ట్ర మంత్రి డి.కె. అరుణ చేతుల మీదుగా సమాచార శాఖ ద్వితీయ పురస్కారం, 2013లో జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతి దక్కించుకున్నారు. 2015 అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో నాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, జిల్లా ఎస్పీ జోయల్ డేవిస్ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభా పురస్కారాన్ని స్వీకరించారు. స్టూడియో ఫోటోగ్రఫీకే పరిమితం కాకుండా ధర్మపురి నియోజకవర్గ టీవీ5 న్యూస్ ఛానల్ రిపోర్టర్‌గా బాధ్యతలు చేపట్టి జర్నలిజం రంగంలోనూ తనదైన ముద్ర వేశారు. నిరుద్యోగాన్ని జయించి, కుంచించుకుపోని సంకల్పంతో, తన ఆసక్తినే వృత్తిగా మలుచుకుని నాలుగు దశాబ్దాలుగా కెమెరాతో విశ్వరూపం చూపుతున్న వడ్లూరి రవీందర్ ప్రయాణం నేటి యువతకు మార్గదర్శకం. గోదావరి తీర పుణ్యక్షేత్రం ధర్మపురి నుండి బెంగళూరు జాతీయ స్థాయి వేదికల వరకు ఎదిగిన ఈ దృశ్య కళాకారుడు, వెలుగు నీడల రంగుల ప్రపంచంలో మరిన్ని అద్భుతాలను ఆవిష్కరిస్తూ భావితరాలకు సృజనాత్మక సందేశాన్ని అందిస్తున్నారు.

# దర్మరస్వామీ కాలనీలో స్ఠానికులకే ఇళ్లపట్టాలు ఇవ్వాలి

**-ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్‌కు తెజసా వినతి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని దర్మరస్వామీ కాలనీలో స్దానికులకే ఇల్లపట్టాలు ఇవ్వాలని ఇబ్రహింపట్నం తహసీల్దార్ వరప్రసాద్ కు తెలంగాణ జనసమితి నాయకులు బుధవారం వినతి పత్రం సమర్పించారు. కాలనీలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వల్ల వర్షపు నీరు నిల్వ ఉండి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, దోమలు పెరిగి ప్రజలకు అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని, రోడ్లు సరిగా లేకపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. కాలనీలో డ్రైనేజీ రోడ్డు సౌకర్యాలు కల్పించి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం లో పెర్కోన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు కంతి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్ ,మహమ్మద్ అజారుద్దీన్ ,తలారి నవీన్, పరశురాం, కనక దినేష్ ,కనక జగన్, హరీష్ ,సాగర్ ,తిరుపతి, ప్రవీణ్, రిజ్వాన్, మారుతి ,నిఖిల్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## జలసిరి గ్రామ సభలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆగష్టు (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని యామపుర్ ,ఎర్రాపుర్, కోమటీకోండపుర్,డబ్బ గ్రామలలో బుధవారం ఎంపిడిఓ గణేష్, తహశీల్దార్ వరప్రసాద్,ఎఓ రాజ్ కుమార్,ఎంపీఓ రామకృష్ణ రాజుల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ఈసందర్భంగా అదికారులు మాట్లాడుతూ వాతావరణం లో ఎల్నినో ప్రభావం వల్ల ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఎర్పాటు చెసుకోవలని, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, స్వచ్ఛభారత్ సుచనలు, జలసిరి వంటి అంశాల పైన, ఎల్నినో ప్రభావం ద్వారా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎస్ బి యం స్వచ్ఛ భారత్ లో గల ప్రతి గ్రామం లో నాలుగు రకలా చెత్త డబ్బలు తడి, పొడి, శానిటరీ చెత్త, ప్రత్యేక జాగ్రత్త అని ఉంటాయని వాటిని ఏ విధముగా వాడాలో ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలొ చేయాలవల్సిన పనులు వాటీ వివరాములు చర్చించారు. జలసీరి వల్ల మనం నీటిని భవిష్యత్తులో ఏ విధముగా ఉపయోగపడుతుందో వివరించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ లు,ప్రజాప్రతినిధులు ,అయా శాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సరఫరా, విక్రయం కేసులో నిందితునికి ఏడేళ్ల జైలుశిక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 5 :** గంజాయి సరఫరా, అమ్మకానికి పాల్పడిన నిందితునికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ జగిత్యాల జిల్లా మొదటి అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి జి. సునీత రవీంద్ర రెడ్డి బుధవారం తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 మార్చి 23న గోర్రపల్లి గ్రామ శివారులో వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో నిందితుడు రావులకరి నితిన్ సంచిలో 4 కిలోల గంజాయి తీసుకెళ్తూ పట్టుబడగా పోలీసులు కేసు నమోదు చేశారు. మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఎస్.ఐ కిరణ్ కుమార్లు సాక్ష్యాలను కోర్టు ప్రవేశపెట్టగా, బుధవారం న్యాయమూర్తి జి.సునీత రవీంద్రరెడ్డి తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఎస్.ఐ కిరణ్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల నర్సయ్య, సి.ఎం.ఎస్ ఎస్సై ఎస్. శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ రంజిత్, సి.ఎం.ఎస్ కానిస్టేబుల్ రాజు లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, సరఫరా మరియు అమ్మకాలపై పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. యువత భవిష్యత్తును నాశనం చేసే మాదక ద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి పెంపకం, రవాణా, నిల్వ, సరఫరా, అమ్మకాల వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎన్‌ఎపిఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పాదయాత్రకు మద్దతు కోరిన సీపీఐ నేతలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,ఆగస్టు 5 :** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ1చేపడుతున్న ఉద్యమాలకు మద్దతు ఇవ్వాలని టీఆరెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ రఘును సీపీఐ నేతలు కోరారు. బుధవారం ఆయనను కలిసిన నాయకులు ఆగస్టు 6నుంచి14వరకు నిర్వహించే పాదయాత్రలు,సెప్టెంబర్ 1న చేపట్టే ఛలో ఢిల్లీ కార్యక్రమాలకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.ధరల అదుపు,నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, ఉచిత విద్య,వైద్యం,మహిళా రిజర్వేషన్ల అమలు, బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికల నిర్వహణ అంశాలపై ఈ పాదయాత్ర చేపట్టానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం,బీడీ కార్మిక సంఘం నేతలు సుతారి రాములు,యెన్నం రాధ,ఇతర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**-పాఠశాలలో ముదస్తు బోనాల ఉత్సవం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఫకీర్ కొండాపూర్ గ్రామం లోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు .తెలంగాణ సాంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బోనాల పండుగ విశిష్టతను వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో శిశువులకు తల్లిపాల ప్రాముఖ్యత, తల్లిపాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలకు గ్రామ సర్పంచ్ తోట రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు తల్లిపాలు శిశువుల ఆరోగ్యానికి అమూల్యమైనవని, ప్రతి తల్లి తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలనే అందించాలని సూచించారు. అలాగే పాఠశాలల్లో విద్యతో పాటు సంస్కృతి,సంప్రదాయాలను అందించేందుకు ప్రతిఒక్కరు కృషి చెయ్యలన్నారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్ రోదసి,ఎంపీయూపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు రేణుక, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ సింగని మారుతి, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో వైభవంగా తెలంగాణ బోనాలు

**-అలరించిన మెహందీ వేడుకలు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తెలంగాణబోనాలు, మెహందీ సంబరాలు కన్నులపండువగా నిర్వహించారు.సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుతూ,విద్యార్థుల్లో మన ఆచారాలపై అవగాహన పెంచేందుకు పాఠశాల ఆవరణలో కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో మెహందీ డిజైన్లతో సందడి చేశారు.అనంతరం తెలంగాణ సంస్కృతికి ప్రతీకయైన బోనాలను భక్తిశ్రద్ధలతో ఎత్తి, పాఠశాల ప్రాంగణంలో ఊరేగింపుగా నిర్వహించారు.వేడుకలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోందడపాణి మాట్లాడుతూ మన సంస్కృతీ సాంప్రదాయాలు, పండుగల విశిష్టతను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.విద్యతో పాటు పాఠశాలల్లో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,గ్రామ ప్రజాప్రతినిధులు, ఎస్.ఎమ్.సి కమిటీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారు గృహ జ్యోతి దరఖాస్తు చేసుకోవాలి

**-ఆగస్టు 10 వరకు విద్యుత్ శాఖ సెక్షన్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ**

**-అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- విద్యుత్ శాఖ ఇంజనీర్ శ్రీరాముల సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, ఆగస్టు (05) :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు విద్యుత్ బిల్లులపై రాయితీ కల్పిస్తున్న నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మండలంలోని అర్హులైన ప్రజలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్ శాఖ ఇంజనీర్ శ్రీరాముల సతీష్ అన్నారు.అగస్టు 10వ తేదీ వరకు సంబంధిత విద్యుత్ శాఖ సెక్షన్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు బుధవారం పెర్కోన్నారు. మండలం లోని గోదుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండ,ఫకిర్ కోండాపుర్, యామపుర్,ఇబ్రహీంపట్నం, వేముల కుర్తి, బర్దిపూర్, ములరాంపూర్, కేశాపూర్, కోజన్ కొత్తూర్,ఎర్దండి గ్రామాలకు చెందిన అర్హులైన కుటుంబాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,ఇంకా దరఖాస్తు చేసుకోని లబ్ధిదారులు వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బంది ద్వారా అధికారులను సంప్రదించి గృహ జ్యోతి పథకం కింద అర్హులైన కుటుంబాలకు విద్యుత్ వినియోగంపై ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పొందేందుకు అవసరమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, తాజా విద్యుత్ కన్స్యూమర్ బిల్లు, మొబైల్ నంబర్ వివరాల జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా జత చేయాలని పేర్కొన్నారు.గ్రామాల వారీగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, ప్రజలు ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా సెక్షన్ కార్యాలయంలోనే దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

# తల్లిపాలే చిన్నారులకు ఆరోగ్యం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 5:** తల్లిపాలే చిన్నారులకు ఆరోగ్యకరమని అంగన్ వాడి టీచర్లు విజయలక్ష్మి, సాజిదా లు అన్నారు. బుధవారం పట్టణంలోని జండా మహేళ అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలను అందించడం అత్యంత కీలకమని, తొలి ఆరు నెలలు వరకు శిశువుకు కేవలం తల్లి పాలు అందించాలని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు అతీయ బాను, వంశీప్రియా, రిజ్వానా బేగం, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 05 :** హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘనంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పిలుపు నిచ్చారు.బీజేపీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా చేపట్టాలని ఆయన అన్నారు.ఈ మేరకు జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, మోర్చాల అధ్యక్షులతో ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది.హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్ ఆసాని రామలింగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమ నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.ప్రతి భారతీయుని లో దేశభక్తి భావాన్ని బలోపేతం చేయడమే హర్ ఘర్ తిరంగా లక్ష్యమని గోపి పేర్కొన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రజలను కూడా భాగస్వాము లను చేయాలని సూచించారు.

**కార్యాచరణ ఇలా..**

ఆగస్టు 6,7తేదీలలో అన్ని మండ లాల్లో మండల స్థాయి సమావేశాలు. ఆగస్టు 7, 8, 9 తేదీలలో సామాజిక, స్వచ్ఛంద సంస్థలతో సమావేశాలు. ఆగస్టు 9, 10 తేదీలలో ఇంటింటికీ జాతీయ పతాకాల పంపిణీ.ఆగస్టు 10 ఉదయం 8 నుంచి 10 గంటల మధ్య రాష్ట్రవ్యాప్తంగా ఒకే సమయంలో పతాకావిష్కరణ.సోషల్ మీడియా ప్రొఫైల్ చిత్రాలుగా జాతీయ పతాకం వినియోగం.సరల్, నమో యాప్‌లలో ఫోటోల అప్‌లోడ్.ఆగస్టు 10 నుంచి 14వరకు తిరంగా ర్యాలీలు, యాత్రలు. ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగురవేత. బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 25 ట్రాక్టర్లు, ఎడ్లబండ్లతో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించాలని కూడా నిర్ణయించారు.రైతులు,యువత, మహిళలు,మాజీ సైనికులు,వివిధ సామాజిక వర్గాల ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని గోపి పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర నాయకుడు లింగంపల్లి శంకర్, పార్లమెంట్ కో-కన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండ మల్లేశం,మల్లారపు సంతోష్ రెడ్డి,బర్కం లక్ష్మి,అధికార ప్రతి నిధి నవీన్ యాదవ్,మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లంఅన్నపూర్ణ,ఎల్లారె డ్డిపేట మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రం పాల్గొన్నారు.సమావేశం అనంతరం బీజేపీ జిల్లా ఎక్స్-సర్వీస్ మెన్ సెల్ కన్వీనర్ పవన్ కుమార్‌ను రెడ్డబోయిన గోపిశాలువాతో సన్మానించారు.దేశ రక్షణలో మాజీ సైనికుల సేవలు గర్వకారణమని, సమాజ సేవలోనూ వారి పాత్ర ప్రశంస నీయమని ఆయన కొనియాడారు.

# మానేరు నీటిని వృథా కాకుండా చెరువులు, కుంటలు నింపాలి

**-సిరిసిల్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 05 :** ఎగువ మానేరు డ్యాం నిండుతున్న నేపథ్యంలో నీటిని వృథా కాకుండా ముందస్తు చర్యలు తీసు కోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేకే మహేందర్ రెడ్డి సంబంధిత ఇరిగేషన్ అధికారులకు సూచించారు.బుధవారం ఎగువ మానేరు డ్యాంను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో ఎల్‌నినో ప్రభావం ఉందని భారత వాతావరణ శాఖ నివేదికలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, మానేరు నీరు ఫ్లో రూపంలో వృథా కాకముందే కాలువల ద్వారా విడుదల చేసి చెరువులు, కుంటలను నింపాలని అధికారులను కోరారు.రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి, మాజీ మండల అధ్యక్షుడు ఎండి హమీద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పర్స హనుమాన్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలక రాజు, ఓరుగంటి నరసింహులు, ఎండి



నుస్రత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.మానేరు ప్రాజెక్టును సందర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఏగువ మానేరు ప్రాజెక్టును గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మల తిరు పతిగౌడ్‌తో కలిసి సందర్శించారు.

# రైతులకు బహు ఆదాయం..ఆయిల్ ఫామ్ సాగు

**-ఉద్యానవన అధికారి జ్యోతి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 5 :** రైతులకు బహు ఆదాయం ఆయిల్ ఫామ్ సాగు అని ఉద్యానవన అధికారి జ్యోతి తెలిపారు.రామగుండం, మంథని డివిజన్‌ల ఆయిల్‌పామ్ రైతులకు ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు , ఆయిల్‌పామ్ పంటలో పరాగసంపర్కం జరగడానికి అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించే వీవిల్స్/ కీటకం వేసవి కాలంలో ఎండ తీవ్రత ఈ సంవత్సరం ఎక్కువగా నమోదు అయింది కావున తగిన స్థాయిలో కీటకము ఉత్పత్తి కాకపోవడం వల్ల ప్రస్తుతం ప్రారంభ దశలో ఏర్పడుతున్న గెలలు సరైన పరాగసంపర్కం జరగక గెలలు ప్రారంభ దశలో అభివృద్ధి జరగడం లేదు అని పేర్కొన్నారు.





ప్రస్తుతం ఎల్-నినో ప్రభావం కారణం గా సాధారణం కంటే వర్షపాతం తక్కువ గా నమోదవడంతో వీవిల్స్ ఉద్భుతి పెరగడంలో ఆలస్యం ఏర్పడింది అని తెలిపారు. ఈ పరిస్థితి పెద్దపల్లి జిల్లాలోనే కాకుండా పలు ప్రాంతాల్లో కూడా కనిపిస్తోంది అని పేర్కొన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని, ఇప్పటికే వీవిల్స్ సమృద్ధిగా ఉన్న ఇతర జిల్లాల్లోని, పెద్ద ఆయిల్‌పామ్ తోటల నుండి వీవిల్స్‌ను సేకరించి, రామగుండం మరియు మంథని డివిజన్‌ల పరిధిలోని ఆయిల్‌పామ్ తోటల్లో వచ్చే రెండు నుండి మూడు వారాల లో విడుదల చేయడం జరుగుతోంది అని తెలిపారు. దీని ద్వారా తోటల్లో వీవిల్స్ సంఖ్య క్రమంగా పెరిగి, పరాగసంపర్కం మెరుగుపడి, గెలల దిగుబడి పెరిగే అవకాశం ఉంది అది స్పష్టం చేశారు.అందువల్ల రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా తమ ఆయిల్‌పామ్ తోటల్లో సక్రమంగా నీటి యాజమాన్యం, ఎరువుల నిర్వహణ చేపడుతూ, ఉద్యాన శాఖ అధికారులు మరియు కంపెనీ ఫీల్డ్ సిబ్బంది సూచనలను పాటించాలని కోరుతున్నాము అన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**

**-బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ప్రణవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 4 :** అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేస్తామని, సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పరిస్థితి బాగోలేక ఆసుపత్రులపాలైన పేద ప్రజలకు ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం స్థానిక పట్టణంలోని పలు వార్డుల్లో 31మంది లబ్ధిదారులకు రూ.13 లక్షల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భం గా ప్రణవ్ మాట్లాడుతూ ప్రతి గడపకు సంక్షేమం అందించడమే తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఆయా వార్డుల్లో పలువురు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్మన్ అంజలి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ



**చురకలు ప్రతినిధి,వరంగల్ ఆగస్టు 05 :** గ్రేటర్ వరంగల్ 12వ డివిజన్ పరిధిలో పని చేసే మున్సిపల్ కార్మికులకు బీఆర్ఎస్ నాయకుడు రాజు పటేల్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం దేశాయిపేటలో రాజు పటేల్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు పటేల్ మాట్లాడుతూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ 12వ డివిజన్ నాయకులు సంజీవ్, అంకత్ రవి, సాగర్ గౌడ్, భారత్ రవి, ఇట్యాల కుమారస్వామి, జూలూరు నాగరాజ్, రాజన్ బాబు, సందీప్ పటేల్, శివ, రాయుడు, శ్రీకాంత్, ప్రశాంత్, భాను తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి కూలిపోయిన ఇళ్లను పరిశీలించిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 05 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బాకురుపల్లి గ్రామంలో కురిసిన వర్షాల కారణంగా ఏనుగుల నరేష్ మరియు అడూప భారతి వారి ఇంటి పైకప్పు కూలిపోవడం జరిగింది.ఈ ఘటనపై సర్పంచ్ శ్రీమతి బొడ్డు జయశ్రీ భాగ్యరాజ్,ఉపసర్పంచ్ పడిగేలా రవీందర్, వార్డ్ సభ్యులు అశోక్,గ్రామ పంచాయతీ కార్యదర్శి పవిత్ర మేడం, గ్రామ పాలకవర్గ సభ్యులు మరియు GPO గారితో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందుబాటులో ఉన్న సహాయాన్ని అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణీ



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్ట్ 05 :** వీణవంక మండలం ఎలబాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అమెరికాకు చెందిన భారతీయ (ఎన్ఆర్ఐ) సేవా సంస్థ మనసేవదళ్ ఫౌండేషన్ రూ.40,000 విలువైన స్పోర్ట్స్ డ్రెస్‌లను మొత్తం 81 మంది విద్యార్థులకు ఉపాధ్యాయుల చేతుల మీదికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గత నాలుగు సంవత్సరాలుగా ఈ సంస్థ ఎలబాక జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు, క్రీడా సామగ్రిని అందిస్తూ ప్రోత్సహిస్తోంది. ఈ సందర్భంగా మనసేవదళ్ ఫౌండేషన్ నిర్వాహకులకు, ముఖ్యంగా సత్య మామిడాల కి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల హెచ్ఎం పావని, ఉపాధ్యాయులు సతీష్ కుమార్, బల్బీర్, మహేందర్,నర్సింహారెడ్డి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన "సంగీతం"



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 05 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గుండారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారు భూమి పూజ చేశారు. బుధవారం రాచర్ల గుండారం గ్రామపంచాయతీ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ సబెర బేగం గారితో కలిసి కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని 30 మహిళా సంఘాలకు ఉపయోగపడే రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి మహిళా సంఘాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని 30 మహిళా సంఘాలకు ఈ భవనం సేవలందించనుంది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుడిద రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా కార్యదర్శి గిరిధర్ రెడ్డి, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ మైనారిటీ సెల్ అధ్యక్షులు సాహెబ్, ఎస్కే గౌస్, గంభీరావుపేట మండల అధ్యక్షుడు తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఉపాధి పొందాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 5 :** మహిళలు స్వయం ఉపాధితో ఉపాధి పొందాలని మహిళా సాధికార కేంద్రం కోఆర్డినేటర్ దయాన అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా పెద్ద బొంకురు గ్రామంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మరియు జెండర్ స్పెషలిస్ట్ ఎస్. సంధ్య రాణి లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సేవల గురించి, టోల్ ఫ్రీ నెంబర్లు- 1098, 181, 14567, 155326, 112, 1908 ల గురించి మరియు ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు , ఆశ వర్కర్, అంగన్వాడీ టీచర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన సదస్సు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, ఆగష్టు 05 :** ప్రభుత్వ జూనియర్ కళాశాల,ఎల్లారెడ్డిపేటలో బుధవారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు.కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు ఎల్లారెడ్డిపేట మండల పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డిజిటల్ భద్రత, ఆన్‌లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచార రక్షణపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్ మాట్లాడుతూ,ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గుర్తు తెలియని ఫోన్ కాల్స్, నకిలీ వెబ్‌సైట్లు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల పట్ల విద్యార్థులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.సైబర్ మోసాలకు ఎవరైనా గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930జాతీయ సైబర్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని, లేదా సమీప పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలని సీఐ వెంకటేశ్ సూచించారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును తిరిగి పొందే అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మరియు సమాజంలోని ఇతరులకు కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యాభ్యాసంపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. డిజిటల్ ప్రపంచంలో బాధ్యతాయుతంగా వ్యవహరించడం, సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండటం నేటి అత్యవసర అవసరమని పేర్కొన్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యం, అప్రమత్తత మరియు సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్,ఎస్ఐ నర్సింహులు,కళాశాల ఇంచార్జి కె.సత్యనారాయణ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వాసరవేణి పర్శరాములు,అధ్యాపకులు మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, జ్యాతోతు శ్రీనివాస్, గజ్జెల గంగాధర్, అనుముల రవిచంద్ర, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమీ,బోధనేతర సిబ్బంది విమల్ కుమార్,కనిమేని దేవేందర్,షాహినా సుల్తానా,నిఖిల్,పోలీసు శాఖ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మనం స్వతంత్రులం - సమాన సమాజ నిర్మాణమే లక్ష్యం

**-ఖానాపురం లక్ష్మణ్ మాదిగ**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగష్టు 05 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని బండ లింగంపల్లి,నారాయణపురం, కోరుట్లపేట గ్రామాల్లో బుధవారం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలను నూతనంగా ఏర్పాటు చేశారు.పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇన్‌చార్జి పుట్ట రవిమాదిగ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఖానాపురం లక్ష్మణ్‌మాదిగ మాట్లాడుతూ, అస్పృశ్యత, ఆర్థిక అసమానతలు, లింగ వివక్ష లేని నూతన సమాజ నిర్మాణమే ఎమ్మార్పీఎస్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.గ్రామాల్లో మాదిగ కుల పెద్దలతో సమావేశాలు నిర్వహించి, యువతను ఉద్యమంలోకి తీసుకురావడం, వారికి సంస్థలో అవకాశాలు కల్పించడం కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.గౌతమ బుద్ధుడు, కబీర్,సంత్ రవిదాస్,మహాత్మజ్యోతిరావు పూలే,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్,బాబు జగ్జీవన్‌రామ్ వంటి మహనీయులు సమాన సమాజం కోసం జీవితాంతం పోరాడారని గుర్తు చేశారు.వారి త్యాగాల వల్ల సమాజంలో మార్పులు వచ్చినప్పటికీ,ఇప్పటికీ ఎస్సీలపై దాడులు, దౌర్జన్యాలు,వివక్ష కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.సబ్బండ కులాలన్నీ ఏకతాటిపైకి వచ్చి మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీలను బలోపేతం చేస్తామని తెలిపారు.బండ లింగంపల్లి గ్రామ కమిటీఅధ్యక్షుడు గాకొడ ముంజ దేవయ్య మాదిగ,ఉపాధ్యక్షుడుగా కొత్తపెల్లి దేవరాజు మాదిగ,ప్రధాన కార్యదర్శిగాసిరిసిల్ల దేవయ్య మాదిగ, నారాయణపురం గ్రామ కమిటీ అధ్యక్షుడుగా తాళ్లపెల్లి బాల నరసింహ మాదిగ, ఉపాధ్యక్షుడుగా పెద్దల రాజ్యం మాదిగ,ప్రధాన కార్యదర్శిగా తాళ్లపెల్లి ఆంజనేయులు మాదిగ,కోరుట్లపేట గ్రామ కమిటీ అధ్యక్షుడుగామోదెనపల్లి దేవరాజు మాదిగ,ఉపాధ్యక్షుడుగా మిడిదొడ్డి రమేష్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగాసడిమెల సంతోష్ మాదిగలు నియమితులు అయ్యారు.ఈ కార్యక్రమంలో జడల బాలరాజు మాదిగ, సిరిసిల్ల రాజయ్య మాదిగ, బర్కుటి శివశంకర్ మాదిగ, అందే సామెల్ తదితరులు పాల్గొన్నారు. కుల బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన కమిటీలకు అభినందనలు తెలిపారు.

### ఆషాఢ బోనాల మహోత్సవంలో

# పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగష్టు 05 :** ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ఎంప్లాయిస్ యూనియన్‌తో పాటు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి బోనాల ఊరేగింపులో పాల్గొని ఉత్సవాల వైభవాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, అమ్మవారి కటాక్షంతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే బోనాల ఉత్సవాలు సమాజంలో ఐక్యత, సామరస్య భావాలను పెంపొందించ డంతో పాటు ఆధ్యాత్మిక చైతన్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో దేవస్థానం ప్రతినిధులు, ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతు సమస్యలపై పోరాటం : ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 5 :** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై గళమెత్తాలని, ప్రభుత్వంపై పోరాటం చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశాన్ని కౌశిక్ రెడ్డి గారు నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు,సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. సమావే శానికి ముందు ఇటీవల మృతి చెందిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి చెందిన సందర్భంగా మౌనం పాటించినివాళి అర్పించారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న పంటల పరిస్థితి, సాగునీటి కొరత, రైతులకు ఎదురవుతున్న యూరియా సమస్యలపై ఎమ్మెల్యే ఆయా



గ్రామాల నాయకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందా, పంటలకు సాగునీరు అందుతున్నదా, ఏయే ప్రాంతాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉందనే అంశాలపై నాయకులతో వివరంగా చర్చించారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే నాయకులకు సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు, బూత్ స్థాయి కార్యకలాపాలను పటిష్టం చేసి పార్టీకి మరింత బలమైన పునాది ఏర్పాటు చేయాలని అన్నారు.సర్ ఓటర్ ప్రక్రియలో పాల్గొన్న బూత్ ఏజెంట్లకు ధన్యవాదాలు తెలిపారు.ప్రతి గ్రామం, ప్రతి బూత్‌స్థాయిలో పకడ్బందీగా పూర్తి చేయడంతో పాటు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగ వంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలి. ఎన్నికలను సమర్ధవంతంగా ఎదుర్కొనే విధంగా ఇప్పటి నుంచే గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని ఎమ్మెల్యే అన్నారు. కేసీఆర్ గారి పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, మళ్లీ కేసీఆర్ గారిని ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.రైతులు, పేదలు, సామాన్య ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వారి పక్షాన నిలబడాలని,ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 5 :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని షీటీం లావణ్య అన్నారు.బుధవారం రామగుండం సి. పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ వారు నశ ముక్త్ యువ ప్రోగ్రాం లో భాగంగా గోదావరిఖని లొ గవర్నమెంట్ డీగ్రీ కాలేజీ విద్యార్థులకు షీటీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా షీ టీమ్ ఇంచార్జ్ ఎస్సై లావణ్య మాట్లాడుతూ విద్యార్థుల ఎలా ఉండాలి,పోక్సో యాక్ట్ గురించి, సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎలా ఉంది, విద్యార్థుల ప్రవర్తన నియామవాలి గురించి



తెలిపారు మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ గురించి తెలిపారు.ఈ సందర్భం గా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీటీం నిఘా ఉంటుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు , అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని, అలాగే ఆన్లైన్ మోసాలకు గురైతే 1930 కి ఫోన్ చేయాలనీ, మహిళలకు ప్రయాణ సమయం లొ ట్రావెలింగ్ సేఫ్టీ అప్ టి -సేఫ్ ఆప్ వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లొ ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా , మరియు ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ సభ్యులు, సురేష్, మౌనిక, స్నేహలత పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర పారా బైల్డ్ రైస్ మిల్లులో విజ్ లెన్స్ అధికారుల తనిఖీలు

**-వివరాలను డిసిఎస్‌వో వెల్లడిస్తారని విజిలెన్స్ అధికారులు**

**-ఢిసిఎస్ వోకు ఫోన్ చేస్తే సివిల్ సప్లై డి ఎం కు ఫోన్ చేయండన్నారు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 05 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామ శివారులోని శ్రీ రాజరాజేశ్వర పారా బైల్డ్ రైస్ మిల్లులో స్టేట్ విజిలెన్స్ అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు.బి ఆర్ఎస్ పార్టీ కె సి ఆర్ ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా తీసుకొని దుమాల గ్రామ శివారులో పదిర గ్రామానికి చెందిన పదిమంది దళితులకు దళిత బంధు పథకం కింద మంజూరు చేసిన విజయలక్ష్మి పార బైల్డ్ రైస్ మిల్లును వారు నిర్వహించడంలేదు



అట్టి రైస్ మిల్లును అద్దెకు తీసుకొని శ్రీ రాజరాజేశ్వర పారాబైల్డ్ రైస్ మిల్లు యజమాన్యాం వారు గోదాముగా వినియోగించుకుంటున్నామని జిల్లా డి సిఎస్‌వో అధికారులు ఇచ్చిన అనుమతి పత్రాలును విజిలెన్స్ అధికారులకు చూపడంతో విజయలక్ష్మి పారాబైల్డ్ రైసు మిల్లును విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేశారు.ఈ విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అధికారులను వివరణ వివరాలు వెల్లడించాలని కోరగా విజిలెన్స్ డి.ఎస్.పి విలేకరులతో మాట్లాడుతా తాము వివరాలను సేకరిస్తున్నామని తమ తనిఖీ పూర్తి కాలేదని పూర్తి చేసుకున్న తరువాత డిసిఎస్ ఓ వెల్లడిస్తారని చెప్పారు.దీంతో మధ్యాహ్నం3 :13నుంచి 3 :26 వరకు 9 సార్లు,సాయంత్రం 5:55 గంటలకు ఫోన్ చేస్తే జిల్లా సివిల్ సప్లై డిఎం 7995050723 కి ఫోన్ చేయండి వివరాలు వెల్లడిస్తారని చెప్పడంతో సాయంత్రం 5:57 గంటలకు ఫోన్ చేస్తే డి సి ఎస్ ఓ వెల్లడిస్తారన్నారు. పూర్తి వివరాలను డిసిఎస్ఓ గాని డిఎం గాని విజిలెన్స్ అధికారులుగాని వెల్లడించలేక పోయారు .తనిఖీ చేపట్టిన అదికారులు వివరాలు వెల్లడిస్తారని పోతే ఆయన వెల్లడిస్తారని ఈయన ఈయన వెల్లడిస్తారని ఆయన విలేకరుల పట్ల అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరించారు.



## జిల్లాలో పలువురు ఎస్ఐల బదిలీలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 5 :** జగిత్యాల జిల్లా పోలీసు శాఖలో ఎస్ఐలను బదిలీ చేస్తూ బుధవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. డీసీఆర్బీలో విధులు నిర్వహిస్తున్న ఎస్. సదాకర్ ను ధర్మపురి పోలీస్ స్టేషన్ ఎస్ఐ-1 గా నియమించగా, ప్రస్తుతం ధర్మపురి ఎస్ఐగా ఉన్న మహేష్ను వీఆర్ కు బదిలీ చేయగా, జి. శ్యాంరాజ్ ను కోరుట్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## స్కూల్ బస్సు ప్రమాదంలో యువకుడి మృతి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామానికి చెందిన యువకుడు రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఇబ్రహింపట్నం ఎస్ ఐ నవిన్ కుమార్ తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం, జూలై 31న సాయం లో వర్షకొండ గ్రామానికి చెందిన సల్వాల రాజేష్ (28) తన యమహా ఆర్-15 ద్విచక్ర వాహనంపై ఎరుగట్ల నుండి వర్షకొండకు వస్తున్నాడు. ఈ క్రమంలో వర్షకొండ గ్రామ బస్టాండ్ సమీపంలోని చర్చి ఎదుట రవీంద్ర స్కూల్‌కు చెందిన మెట్ పల్లి బస్సు నంబర్ టిజి 21 టీ 1192 ను డ్రైవర్ గుండు గణేష్ అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వెనక్కి తీస్తూ ఆకస్మికంగా రోడ్డుపైకి తీసుకురావడంతో రాజేష్ నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి బస్సు ముందు టైరు భాగాన్ని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రాజేష్ రోడ్డుపై పడిపోయి తలకు తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. వెంటనే అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం మైత్రి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి మరింత మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ పట్టణంలోని ప్రతిభ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ఆగస్టు 5న మధ్యాహ్నం రాజేష్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తల్లి సల్వాల నర్సు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పొలంలో వరి నాట్లు వేసిన అక్షర స్కూల్ విద్యార్థులు



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఆగస్టు 5 :** వ్యవసాయం ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో ఎండపల్లి మండలం రాజారాంపల్లిలోని అక్షర హై స్కూల్ ఆధ్వర్యంలో ప్రత్యేక వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పొలంలోకి దిగి వరి నాట్లు వేశారు. రైతులు వరి నాట్ల పద్ధతి, సాగు విధానాలు, పంట సంరక్షణ వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు.రైతులు ఎదుర్కొనే శ్రమను ప్రత్యక్షంగా అనుభవించిన విద్యార్థులు వ్యవసాయం పట్ల మరింత అవగాహన పెంచుకున్నారు. చిన్నప్పటి నుంచే వ్యవసాయం పట్ల గౌరవ భావం, ప్రకృతి పట్ల బాధ్యత పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రైతులతో కలిసి వరి నాట్లు వేస్తూ వ్యవసాయ పనులను ఆసక్తిగా పరిశీలించారు.

## స్థంభంపల్లి చెరువు కట్టకు మరమ్మతులు



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, ఆగస్ట్ 5 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లి పెద్ద చెరువుకట్ట ఇటీవల కురిసిన వర్షాలతో ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉందని పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి, చెరువును పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించడంతో కట్టపైనున్న చెట్లను తొలగించడంతో పాటు మరమ్మతు లు చేసేందుకు బుధవారం గ్రామ ప్రజాప్రతినిధులు పనులను ప్రారంభించారు.ఈకార్యక్రమంలో సర్పంచు రాజయ్య, ఉప సర్పంచ్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం గారు..హుజురాబాద్‌పై చిన్నచూపు ఏల?

**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**



హుజురాబాద్..దేశ రాజకీయాలను శాసించిన ప్రాంతం.పూర్వ హుజురాబాద్ నియోజకవర్గంలోనే పీవీ నరసింహారావు స్వగ్రామం వంగర ఉండేది. ఇక్కడే ఆయన చదువుకున్నారు. దేశ రాష్ట్ర రాజకీయాలు ఎప్పుడు కుదుపుకు గురైనా..హుజురాబాద్ లింకు ఉంటుంది.రాజకీయంగా చైతన్య వంతమైన ప్రాంతం ఇది. నిజానికి కొత్త జిల్లాలు ఏర్పాటైనప్పుడు వరంగల్ కరీంనగర్ మధ్యలో ఉన్న హుజురాబాద్ కూడా జిల్లాగా ఏర్పడుతుందని.. అభివృద్ధి చెందుతుందని అందరూ భావించారు. కానీ దురదృష్టవశాత్తు జిల్లా కాలేదు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన ప్పటికీ.. ఇక్కడ పెద్దగా చెప్పుకోదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం హుజురాబాద్ను చిన్నచూపు చూస్తోందనే విమర్శలు కూడా ఉన్నాయి.

**పొన్నంతో అనుబంధం**

హుజురాబాద్ ప్రాంతంతో రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎంతో అనుబంధం ఉంది. ఆయన ఎన్ ఎస్‌యుఐ నాయకునిగా పనిచేసినప్పుడు కూడా ఇక్కడినాయకులతో సంబంధాలు ఉండేవి. ఆయన ఇక్కడ సమావేశాలు నిర్వహించేవారు. మాజీ ఎమ్మెల్యే దివంగత కేతిరి సాయిరెడ్డి తో పొన్నంకు సంబంధాలు ఉండేవి. దివంగత కేతిరి సుదర్శన్ రెడ్డి తోను సంబంధాలు ఉండేవి.ప్రస్తుత కాంగ్రెస్ నేత ప్రణవ్ తాత అయిన మాజీ ఎంపీ సింగాపూర్ రాజేశ్వరరావు,నాడు కాంగ్రెస్ లో పనిచేసిన కెప్టెన్ లక్ష్మీకాంతరావు లతో కూడా పొన్నంకు సంబంధాలు ఉండేవి. అలాగే పూర్వ కమలాపూర్ నియోజక వర్గ నేతలైన మాదాడి రామచంద్రారెడ్డి, కాచాపూర్ వీరారెడ్డి లతో కూడా పొన్నంకు సంబంధాలు ఉండేవి.

**పొన్నం పట్టించుకోవడం లేదా?**

మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ఆయన ఇటు కరీంనగర్, అటు సిద్దిపేట, మరోవైపు హనుమకొండ జిల్లాల్లోనూ ఆయన నియోజకవర్గంలో ఉంది. ఆయన పక్కనే హుజురాబాద్ నియోజకవర్గం ఉంది.ఇక్కడే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లేరు.అయితే హుజూరాబాద్ లో అభివృద్ధికి పొన్నం పెద్దగా కృషి చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇక్కడ గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సి ఉంది.చాలాకాలంగా ఈ సమస్య పెండింగ్లో ఉంది.హుజురాబాద్ నుండి హుస్నాబాద్ కు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం కూడా జరగాల్సి ఉంది. మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ హుస్నాబాద్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా మంజూరు చేయించారు. అలాగే హుస్నాబాద్ జనగామ రోడ్డుకు కూడా ప్రతిపాదనలు పంపించారు. కానీ హుజురాబాద్ హుస్నాబాద్ రోడ్డును మాత్రం ఆయన పట్టించుకోవడం లేదు.ఈ రోడ్డు నిర్మాణం జరిగితే బోర్నపల్లి, ఎలబోతారం,జాగీర్ పల్లి, సైదాపూర్, దుద్దెనపల్లి, బొమ్మనపల్లి, సుందరగిరి తదితర గ్రామాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంది.అలాగే అనేక గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తొలుగుతాయి. హుజూరాబాద్ వాసులు జమ్మికుంట ప్రాంతం వారు హైదరాబాద్ వెళ్లాలంటే ఈ రహదారి గుండానే వెళ్తారు. కరీంనగర్ వరంగల్ మధ్య హైవే నిర్మాణం దాదాపుగా పూర్తయింది. పెంచికల్పేట నుండి కేసి క్యాంపు, హుజూరాబాద్ మీదుగా తుమ్మన పల్లి సింగాపురం..దాటిన తర్వాత హైవే వరకు కూడా నాలుగు లైన్ల రహదారి నిర్మాణం జరగాల్సి ఉంది. హుజూరాబాద్ నుండి నర్సింగాపూర్, కాట్రపల్లి, మాణిక్యపూర్, కొప్పూరు మీదుగా భీమదేవరపల్లి వరకు ఎలుకతుర్తి సిద్దిపేట హైవేను కలుపుతూ నాలుగు లైన్ల రహదారి నిర్మాణం జరగాల్సి ఉంది.ఎలబోతారం నుండి రాములపల్లి,బొమ్మకల్,వంగర మీదుగా భీమదేవరపల్లికి రహదారి విస్తరణ జరగాల్సి ఉంది.సైదాపూర్,ఘన్పూర్ మీదుగా ముల్కనూర్ క్రాస్ వరకు కూడా రహదారి విస్తరణ జరగాలి. హుజురాబాద్ లో ప్రధాన రహదారి ఇరుకుగా మారి ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. హుస్నాబాద్ సిద్దిపేట జిల్లాలో ఉన్నప్పటికీ కరీంనగర్‌కు చెందిన శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను పొన్నం మంజూరు చేయించారు. అయితే హుజూరాబాద్ నియోజకవర్గానికి ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరు కావాల్సి ఉంది. అలాగే అగ్రికల్చర్ కళాశాల, వెటర్నరీ కళాశాల కూడా రావాల్సి ఉంది. మరికొన్ని విద్యా సంస్థలు, పరిశ్రమలు కూడా ఏర్పాటు కావాల్సి ఉంది. హుజూరాబాద్ నుండి పరకాలకు, జమ్మికుంటకు నాలుగు లైన్ల రహదారులు ఇప్పటికే ఉన్నాయి. కొత్తగట్టు నుండి వెన్నంపల్లి సోమారం బూడిద పల్లి, ఎక్లాస్పూర్ దుద్దెనపల్లి మీదుగా రహదారి విస్తరణ కూడా జరగాల్సి ఉంది.అలాగే రేకొండ నుండి చిగురు మామిడికి,ములంగూర్ నుండి సైదాపూర్ కు కూడా నాలుగు లైన్ల రహదారి అవసరం ఉంది. సింగాపురం నుండి ఎరుకల గూడెం, మెట్పల్లి, ఆముదాలపల్లి, బేతిగల్, మీదుగా వీణవంక వరకు.. అలాగే జమ్మికుంట రోడ్డు నుండి సిరిసపల్లి వెంకట్రావుపల్లి పోతిరెడ్డి పేట మీదుగా మెట్పల్లి వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం జరగాల్సి ఉంది. జమ్మికుంట నుండి ఇల్లంతకుంట మీదుగా కమలాపూర్ వరకు అక్కడి నుండి అంబాల మీదుగా బావుపేట వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణం జరగాలి. ఈ రోడ్ల నిర్మాణం జరిగితే గ్రామాలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఇటీవల కాలంలో అన్ని రహదారుల్లో ట్రాఫిక్ కూడా ఎక్కువైంది. హుజూరాబాద్ లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, కమ్యూనిటీ భవనాలు, ఇంటిగ్రేటెడ్ ఆఫీసెస్ కాంప్లెక్స్ నిర్మాణం కూడా పెండింగ్లో ఉంది. కేసీ క్యాంపు వద్ద కొత్త బస్టాండ్ తో పాటు ఇంటిగ్రేటెడ్ ఆఫీసెస్ కాంప్లెక్స్ నిర్మాణం జరిగితే పట్టణ విస్తరణ జరిగి అభివృద్ధి జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికే ఏసీపీ, విద్యుత్, ఎంవిఐ, రూరల్ సీఐ కార్యాలయాలు క్యాంపు లోనే ఉన్నాయి. పొన్నం మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, హైదరాబాద్‌తో పాటు తన నియోజక వర్గానికి మాత్రమే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారు. కేవలం ఒకటి రెండు సార్లు మాత్రమే హుజురాబాద్ను సందర్శించారు. జిల్లా మంత్రిగా అన్ని నియోజకవర్గాలను ఆయన సమాన దృష్టితో చూసుకోవాలనే విజ్ఞప్తులు స్వయంగా కాంగ్రెస్ పార్టీ నుండి వస్తున్నాయి. హుజురాబాద్ మినీ ట్యాంక్ బండ్ గా ఉన్న మోడల్ చెరువును కూడా అభివృద్ధి చేయాల్సి ఉంది. మునిసిపాలిటీ గా ఉన్న హుజూరాబాద్ లో మరిన్ని పార్కులు ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. గతంలో కరీంనగర్ హసన్పర్తి రైల్వే లైన్ కూడా ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనలు ముందుకు పోవడం లేదు. ప్రస్తుతం ఉన్న హైవే కు సమాంతరంగా రైల్వే లైన్ కూడా నిర్మాణం జరిగితే హుజూరాబాద్ శివారులోనే రైల్వే స్టేషన్ కూడా భవిష్యత్తులో వచ్చే అవకాశం ఉంది. తద్వారా కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. ఇందుకోసం మంత్రిగా ఉన్న పొన్నం, కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రత్యేక చొరవ తీసుకోవాల్సి ఉంది. గురుకుల పాఠశాలలు కొన్ని అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. శంకరపట్నం, వీణవంక మండలాలకు ఉపయోగపడే కల్వల ప్రాజెక్టును కూడా పునరుద్ధరించాల్సి ఉంది. వీటికి శాశ్వత భవనాలు నిర్మించాల్సి ఉంది. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగి రెండున్నర సంవత్సరాలు పూర్తయి మరో రెండున్నర సంవత్సరాల కాలం మాత్రమే ఉన్నందున.. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకొని హుజురాబాద్ అభివృద్ధికి కృషి చేయాలని, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయిం కోరుతున్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో

# అవినీతిపై పోరాటం చేస్తాం



**-కాంగ్రెస్ కార్యకర్తలే లబ్ధిదారులా?**

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 4 :** హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో పెద్దఎత్తున అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయని, కాంగ్రెస్ విధేయులకే ఇళ్లు మంజూరు చేశారని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆరోపించారు.బుధవారం బిజెపి పార్టీ కౌన్సిలర్లతో ఆయన సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అవినీతికి అడ్డాగా మారిందని,నిజమైన నిరుపేదలు,అర్హులైన వారిని పక్కనబెట్టి, నిబంధనలకు విరుద్ధంగా తన ఇష్టం వచ్చిన వారిని ఎంపిక చేయడం దారుణమన్నారు.అర్హులకు అన్యాయం చేస్తూ పేద ప్రజలకు చెందాల్సిన ఇళ్లను రాజకీయ ఒత్తిళ్లతో కాంగ్రెస్ కార్యకర్తలకు ఇస్తున్నారని మండి పడ్డారు.త్వరలోనే బాధితులకు మద్దతుగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని,అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇండ్లు వచ్చే వరకు పోరాటం ఆపేదిలేదని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ కనుమల విజయ,బిజెపి పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు,హుజురాబాద్ బిజెపి కౌన్సిలర్లు కొలుగూరి సుమలత,దామెర అనూష,అనురాగ్,పంజాల మనోజ్, కొండ ప్రశాంతి,మంచికట్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో

# విద్య,వైద్యానికి పెద్ద పీట వేస్తున్నాం



**-జగిత్యాల డిసిసి అధ్యక్షుడు గాజెంగి నందయ్య**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 5 :** ప్రజాప్రభుత్వంలో జగిత్యాలలో విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తున్నామని జగిత్యాల డిసిసి అధ్యక్షుడు గాజెంగి నందయ్య అన్నారు. జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 100మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.41 లక్షల 35 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు జగిత్యాల మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య,నాయకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడు తూ ఎమ్మెల్యే చొరవతో అత్యధిక సీఎం సహాయనిధి చెక్కులు జగిత్యాలకు మంజూరు అయ్యాయని,కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు న్యాయం చేస్తుందని,జగిత్యాలలో విద్య,వైద్యానికి పెద్ద పీట వేస్తున్నారని,వైద్య సదుపా యాల విస్తరణకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వంతో కలిసి పనిచేసి జగిత్యాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, రూ.235 కోట్లతో నూతన హాస్పిటల్ నిర్మాణం పనులు జరుగుతు న్నాయని తెలిపారు.కాంగ్రెస్‌పార్టీ బలోపే తానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడుబాల ముకుందం, పిఏసిఎస్ చైర్మెన్ సందీప్ రావు, మాజీ ఏఎంసి చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరం బొలిశెట్టి గంగారెడ్డి,గంగాధర్,సతీష్, మహేష్, సర్పంచులు,నాయకులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలి

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**

**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఆగస్టు 5:** ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తుల పరిశీలనను వేగవంతంగా, పారదర్శకం గా,నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ్ గౌడ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి తో కలిసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తుల పరిశీలన కు సంబంధించిన రికార్డులు, పెండింగ్ దరఖాస్తుల స్థితి, పరిశీలన విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత కలిగిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దరఖాస్తుల పరిశీలనను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, అవసర



మైన సమాచారాన్ని దరఖాస్తుదారులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.